తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం


పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 136

గురువారం | అక్టోబర్ 16, 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

- ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దని సూచన




హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,

మిగతా.. 2లో



## బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి

**బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం**

న్యూఢిల్లీ,అక్టోబర్15 (అక్షరగళం): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్‌టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది

మిగతా.. 2లో

## పదేళ్ల అభివృద్ధికి.. రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

- జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కెటిఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు.

ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు

మిగతా.. 2లో



## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

- ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది.

మిగతా.. 2లో

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

**కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్**




న్యూఢిల్లీ,అక్టోబర్15(అక్షరగళం): భారతదేశపు సెమి-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్

మిగతా.. 2లో

## బీసీ జపం చేస్తూ.. ప్రజలకు మోసం

**మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు**



హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన

మిగతా.. 2లో




## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..!

- ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
- ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
- జాగృతి జనం బాట చేపట్టిన కవిత
- పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి.

ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను

మిగతా.. 2లో

## మావోయిస్టులకు వరుస దెబ్బలు

- సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్‌గడ్ సిఎం ముందు లొంగిపోతారని ప్రచారం
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు

నాగపూర్/హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు.



లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్

మిగతా.. 2లో



## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ది లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను

మిగతా.. 2లో



## పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా..?

- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా
- చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాల్సిందే
- కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం): భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని

మిగతా.. 2లో

## త్వరలో అక్రిడిటేషన్ పాలసీ

- జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 15 (అక్షరగళం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్‌తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా.. 2లో

## బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి
# ఓటర్లను కలవండి

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని సూచించారు. ఆర్జేడీ హయాంలో ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్టంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

## బిసి జపం చేస్తూ.. ప్రజలకు మోసం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కువన్నార్లో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీల లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును షో చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపీనాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## త్వరలో అక్రిడిటేషన్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..!

(మొదటి పేజీ తరువాయి)

కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటా మన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరిం చారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్ఎ÷-లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

## మావోయిస్టులకు
# వరుస దెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ. 50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి.

మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ. 6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ. 50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

# పదేళ్ల అభివృద్ధికి.. రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

(మొదటి పేజీ తరువాయి)

కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావ ఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమాన పరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని,ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు.

మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించ బోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరా బాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొం దిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశిం చారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువ బోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవ మానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు.

బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ. 55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ. 55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ. 44, 000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం.

భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ. 100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు.

'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ. 2,585, వడ్లకు రూ. 2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ. 1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచక పోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ. 2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళు ,, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

## ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఖాతాలకు 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2ఈం) ఆప్షన్ ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం

హైదరాబాద్,అక్టోబర్15(అక్షరగళం):తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు.

ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం.

ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం



# తెలంగాణ రౌండప్

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**వెల్దండ, అక్టోబర్ 15 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని కొట్ర మరియు రాచూర్ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాం సుందర్, రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయి బాబా, విజేందర్ రైతులు వెంకటేశ్వర రావ్, నవీన్ రావ్, చెన్నకేశవులు, ఎల్లయ్య, లక్ష్మయ్య, గుల్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభం ఎప్పుడో..!

**ఆమనగల్లు, అక్టోబర్ 15 (అక్షర గళం):**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ గృహం నిర్మాణం పూర్తయ్యి నెల రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ ప్రారంభానికి ముహూర్తం ఖరారు కాలేదు. రూ.5 లక్షలతో నిర్మించే ఇందిరమ్మ గృహం ఎలా ఉంటుందో లబ్ధిదారులకు తెలియజేసేందుకు నిర్మించిన మోడల్ గృహం ఇది.



## భవిష్యత్తుకు క్రమశిక్షణే తొలి మెట్టు

**- కళాశాల ఛైర్మెన్ అల్లాజీ గౌడ్**

**- విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి**

**ఆమనగల్లు, అక్టోబర్ 15 (అక్షర గళం):** ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు క్రమ శిక్షణే తొలి మెట్టుగా నిలుస్తుందని కళాశాల ఛైర్మెన్ చుక్క అల్లాజీ గౌడ్ అన్నారు. మాస్టర్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు బుధవారం పట్టణ కేంద్రంలోని భవాని గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ఛైర్మెన్ అల్లాజీ గౌడ్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేపట్టి సరస్వతీ దేవి చిత్రపటానికి పూజ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అల్లాజీ గౌడ్ సూచించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందు, నాగరాజు, శివలింగం, చెన్నయ్య, కృష్ణయ్య, బిక్షపతి, విశ్వం, యాదయ్య, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**


**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో రూ.17.00 లక్షల వ్యయంతో



నూతనంగా నిర్మించిన "కమ్యూనిటీ హాల్"ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించింది

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 15, (అక్షర గళం):**

ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సాధించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ సచివాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్లతో వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు,పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని అందుకు అవసరమైన చర్యలన్ని సకాలంలో తీసుకోవాలన్నారు. స్వతంత్ర భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్, అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని, నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేసారు.

త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణా ముందుందని, ఇది రైతుపక్ష పాత ప్రభుత్వ మని రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని, గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సత్ఫలితలు సాధించామన్నారు. అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ, ఏవైన సమస్యలు ఎదురైతే సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- **మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**
- **బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం**

**ఆమనగల్లు, అక్టోబర్ 15 (అక్షర గళం):**

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బుధవారం హైద్రాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆమనగల్లు మండలం కొత్తకుంట తండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శోభా చందు నాయక్, లాలయ్య, జన్య నాయక్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. పెన్షన్లను రూ.4వేలకు పెంచకపోవడం, ఆడపిల్ల వివాహానికి తులం బంగారం అందజేయకపోవడం, పూర్తి స్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీన అమలు చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు.



బీఆర్ఎస్ కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ కు భంగపాటు తప్పదని స్పష్టం చేశారు.

పార్టీలో చేరిన వారిలో కేతవత్ పత్య నాయక్, మారం సత్యం. కే శివ నాయక్, మారం మహేందర్, రంజాన్ నాయక్, భీమ్లా నాయక్, గన్యా నాయక్, కాలియా నాయక్, బాలు, శత్రు పార్టీ నాయకులు శ్రీనివాస్ రావు, జైపాల్ నాయక్, లాల్య నాయక్, బాలు నాయక్, గుద్దేటి సైదులు, కుమ్మగొని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**

**సిద్దిపేట, అక్టోబర్ 15, (అక్షర గళం):**

రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మైనర్ డ్రైవింగ్ చేసిన వారి తండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కుపిలిపించి మైనర్ డ్రైవింగ్ ఎంత ప్రమాదమో అందులో ఉన్న శిక్షల గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖ సాగరంలో మునిగిపోతుందని తెలిపారు.సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలన్నారు. తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్



ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలన్నారు. హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధమన్నారు.

రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

నెంబర్ సరిగ్గా లేని వాహ నాలపై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు**

**ఆమనగల్లు, అక్టోబర్ 15 (అక్షర గళం):**
గ్రామ పంచాయతీల్లో పనిచేసే వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర 5వ మహాసభలను మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ఈనెల 24, 25వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ వాల్ పోస్టర్‌లను బుధవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్యార పాండు మాట్లాడుతూ.. పంచాయతీల్లో కార్మికులు మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఆదివారం, పండుగల్లో సెలువులు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల న్నారు. ఈసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ కన్వీనర్ పెంటయ్య, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా సహాయ కార్యదర్శి బాణావత్ లక్ష్మణ్, యూనియన్ మండల అధ్యక్షులు నేనావత్ పాండు, యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పర్వతాలు, ఆశీర్వాదం కుమార్, ధోళి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన మహేష్

**ఆమనగల్లు, అక్టోబర్ 16 (అక్షర గళం):**
కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో ఇటీవలే మృతి చెందిన కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్ అండగా నిలిచారు. బుధవారం బుడ్డమ్మ, రాజు, పున్నమ్మ, నర్సింహాల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబాల సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా ప్రతీ ఒక్క కుటుంబ సభ్యులకు 5 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఇటివలే



ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో గాయపడిన యాదయ్య ను పరామర్శించి ప్రమాదం గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 5 వేల సహాయం అందజేశారు. పేద కుటుంబాలకు మహేష్ యాదవ్ చేసిన సహాయానికి గ్రామస్తులు అభినందించారు. అయన వెంట మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, చంటి, బిక్షపతి, నవీన్, సాదిక్, రాజేష్, లక్ష్మణ్, మధు, మహేష్, రాకేష్, వినోద్, రమేష్, శ్రీకాంత్, శ్రీధర్, వంశీ, శేఖర్ తదితరులు ఉన్నారు.

# కాపు వనభోజనం మహొత్సవానికి హజరు కావాలని కార్పొరేటర్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ హెచ్.ఎం.టి కాలనీ శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి గుడి దగ్గర వి .ఎం .అర్ కాపు సేవ సమితి కాపు వనభోజనం మహొత్సవానికి హజరుకావాలని బుధవారం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావుని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు.




ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి అధ్యక్షులు పాటే శ్రీనివాస రావు, అధ్యక్షులు విల్లా సూర్యనారాయణ మూర్తి , ఉపాధ్యక్షులు చెన్నంశెట్టి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సనక వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ పులిగడ్డ నాగ కిషోర్, ట్రెజరర్ తోట రామ్మోహన్, జాయింట్ సెక్రెటరీ గాజులు జగన్, జాయింట్ సెక్రెటరీ పాలిశెట్టి శ్రీనివాస్, పప్పుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు

**వెల్దండ అక్టోబర్ 16 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ యువ నాయకుల ఆధ్వర్యంలో యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ ను శాలువలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి సత్యం ఈదులపల్లి శ్రీని





వాసులు నక్కర కంటి అర్జున్ దాసరి మహేష్ ఈదులపల్లి జగన్ గంగ పోగు ఆంజనేయులు గడుసు రాజేష్ ఈదులపల్లి రాజు నక్కర కంటి రామకృష్ణ కొప్పు వినోద్ కుమార్ మాడుగుల రమేష్ కొప్పు నవీన్ కుమార్ దాసరి లింగం కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు

**వెల్దండ, అక్టోబర్ 16 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ వినాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్‌ను శాలువలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పర్వత్ రెడ్డి కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ ఎర్ర శ్రీను ముదిగొండ రమేష్ పురుషోత్తం చారి శంకర్ నాయక్ నారాయణ నాయక్ రామకృష్ణ మారేపల్లి శ్రీను నాగార్జున్ రేవెల్లి రాజు మట్ట భరత్ గౌడ్ మట్ట శివ గౌడ్ పుట్ట శివ మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ప్రయోజనకరం

**- కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ**

**వెల్దండ అక్టోబర్ 15 (అక్షర గళం):** పేదలకు ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరంలాగా ఉపయోగపడుతోందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ అన్నారు వెల్దండ మండల పరిధిలోని గ్రామానికి చెందిన కానుక అలివేలు అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుండి 30,000 వేల రూపాయల చెక్కును పెద్దాపూర్ గ్రామంలో బాధితురాలికి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. అనారోగ్యాలకు



గురైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ తో ఉపశమనం కలుగుతుందన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో గానో తోడ్పాటునందిస్తుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి శ్రీను సుధాకర్ రెడ్డి తిరుపతి నాయక్ శ్రీను నాయక్ కొండల్ మల్లేష్ కృష్ణయ్య రాములు కృష్ణయ్య బాలయ్య సైదులు రాములు జంగయ్య ప్రవీణ్ నాయక్ సుధాకర్ అనిల్ కుమార్ అజార్ నవీన్ నాయక్ వెంకటేష్ రమేష్ శ్రీను ప్రశాంత్ అరుణ్ జగన్ తరుణ్ విక్కీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్**

**ఆమనగల్లు, అక్టోబర్ 15 (అక్షర గళం):**
మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఉత్తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లక్ష్మీ నివాస్ పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కలాం గొప్ప శాస్త్ర వేత్తగా, ఇంజనీర్‌గా, భారతదేశం 11వ రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలు ఎనలేనివన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని దేశానికి కలాం చేసిన సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామ లక్ష్మి, టీఎస్ఎస్ఓ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జి మీసాల చిక్కి, కమిటీ సభ్యులు మహేందర్, శివ, రాజు, అభి మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ, అక్టోబర్ 15 (అక్షర గళం):**
వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న చెదురుపల్లి గ్రామానికి చెందిన నాయకులు యువకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అన్ని విధాలుగా గ్రామ నాయకులు యువకులు అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం గ్రామ నాయకులు యువకులు చేయూత చేసి 15,200 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని భార్యకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్ పోలే అశోక్ పోలే అంజయ్య కొమ్ము అంజయ్య కొమ్ము నరసింహ పోలే తిరుపతి కొప్పు మహేష్ పోలే రాజు కొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** అత్యవసర మెంటెనెన్స్ కారణంగా గిరి నగర్ ఫీడర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏ ఇ రంగా రెడ్డి నగర్ సెక్షన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమిత్ర నగర్, గూడెన్ మెట్ట, ఏపీహెచ్బి కాలనీ, పట్వారి ఎంక్లేవ్, గురుమూర్తి నగర్, గిరి నగర్, నిజం హొటల్ బ్యాక్ సైడ్ సామ్రాట్ ఫంక్షన్ హాల్ రోడ్డు తదితర కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని మనవి చేశారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద ఉన్న రూ.180 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

**- బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్**

**హైదరాబాద్, అక్టోబర్ 15, (అక్షర గళం):** బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద ఉన్న 180 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శ్రీను నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి నయా పైసా కూడా ఇవ్వకుండా ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పనుతుందని ఆరోపించారు. నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలలో ఉచిత విద్యను అందించే పథకమైన బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో 180 కోట్ల రూపాయలు బకాయి ఉన్నదన్నారు. ప్రవేట్ పాఠశాల విద్యాసంస్థల యాజమాన్యం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికై చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఏనాడు కూడా ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలకు ఫీజు బకాయిలు చెల్లిస్తూ వచ్చిందన్నారు. ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం ద్వారా ఒకటి నుండి 4వ తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 28 వేల రూపాయలు ట్యూషన్ ఫీజు, ఐదు నుండి పదవ తరగతి వరకు



చదువుతున్న పిల్లలకు సంవత్సరానికి 42,000 గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం చెల్లిస్తూ వచ్చిందన్నారు. ఈ యేడు దసరా సెలవుల తర్వాత ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారన్నారు. గతవారం రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కలెక్టరేట్ ముందు ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న ఎస్సీఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమి పట్టకుండా నిర్లక్ష్యంగా వహించిందన్నారు. ఈరోజు టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కటి హెచ్చరిస్తున్నాము త్వరలో ఈ బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం కింద ఉన్న 180 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఈనెల 18న రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** 42శాతం బీ.సీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఈనెల 18న రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ పిలుపునిచ్చారు. బుధవారం మేడ్చల్ జిల్లా సమితి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) , బీ.సీ.హక్కుల సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికిచ ఆయనతో పాటు సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు ముఖ్యతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకుటుంబ సర్వేను నిర్వహించి ఆ గణాంకాల ఆధారంగా బీ.సీ.రిజర్వేషన్లు ఏర్పాటు చేయాల్సిందిగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కి పంపడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో నూతన రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలలో సభ్యులకు కేటాయింపులు జరుగుతాయనే భావన ఉన్నా, ప్రజలకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేశాయన్నారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో పెట్టి 9 వ షెడ్యూల్ లో చేర్చవచ్చుని కానీ బీజేపీ కి బీసీ బిల్లు పై ఇష్టం లేక రాష్ట్ర ప్రభుత్వల పై నింద మోపుతున్నారని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకోకపోతే గట్టి ఉద్యమం మొదలైనందన్నారు.

ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అక్టోబర్ 18న రాష్ట్రవ్యాప్త రెండు కోట్ల మంది బీ.సీలు, అణగారిన ప్రజా సంఘాలు పూర్తి మద్దతు ఇవ్వాలని, బందును సంపూర్ణ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి,స్వామి,సిపిఐ కార్యవర్గ సభ్యులు శంకర్,లక్ష్మి, కిషన్, ధర్మేంద్ర, హరినాథ్, శ్రీనివాస్,సత్యప్రసాద్,బీ.సీ హక్కుల సాధన సమితి మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి జి.కృష్ణ, అధ్యక్షులు ఏ.బాపిరాజు, బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు ఏ బాపిరాజు గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ్ కార్యదర్శి జి.కృష్ణ సిపిఐ జిల్లా సి.పి.ఐ సభ్యులు బి.శ్రీనివాస్,కె.ప్రమీల, కె.మహాలక్ష్మి సి.హెచ్ బీ.మాధవి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డి.జి.నరేందర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### సీపీఎం పార్టీ దుండిగల్ గండి మైసమ్మ మండల కార్యదర్శి బొడిగె. లింగస్వామి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** దుండిగల్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ దుండిగల్ గండి మైసమ్మ మండల కార్యదర్శి బొడిగె. లింగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు. సిపిఎం పార్టీ దుండిగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో దుండిగల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి వివిధ సమస్యల పైన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ దుండిగల్ మండల కార్యదర్శి బొడిగె లింగస్వామి మాట్లాడుతూ దుండిగల్ డబుల్ బెడ్ రూమ్స్‌లో డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని డ్రైనేజీలు మొత్తం నిండిపోయి రోడ్లమీద పారుతుందని తెలిపారు దీనితో దుర్వాసన వస్తుందని దోమలు విపరీతంగా వస్తున్నాయన్నారు. దుర్వాసనతో అక్కడ నివాసం ఉన్న ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. కుక్కల బెడద ఉందని తెలిపారు . పారిశుద్ధ్యం సరిగా లేదని మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేనియెడలప్రజలందరిని సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. దీంతో కమిషనర్ మాట్లాడుతూ కుక్కల బెడదను పారిశుద్ధ్యన్ని తక్షణమే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు .దివ్య .జ్యోతి .రాధిక .డి లక్ష్మి.సుజాత సమరీన్ .విజయలక్ష్మి .ముంతాజ్ బేగం .అస్మా ఖాన్ . తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట చెరువు నుండి రేర్లకుంట చెరువు వరకు నాలా నిర్మాణం చేయాలి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట చెరువు నుండి రేర్లకుంట చెరువు వరకు నాలా నిర్మాణం చేయాలని వెంబడి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.

బుధవారం మున్సిపల్ ఏఈ, హైడ్రా సిఐ నరేష్, చీఫ్ ఇంజనీర్‌లు నిజాంపేట్ కార్పొ రేషన్ నుండి క్రాంతి నగర్ నుండి వచ్చే డ్రైనేజీ చెరువు నుండి రోడ్డుపైకి రావడం వలన ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని, కొద్ది వర్షం పట్టినట్టయితే రాకపోకలకు వాహనాలకు రెండు నుంచి మూడు గంటలు టైం పడుతుందని తెలిపారు.

ఈ నాలా పునర్నిర్మాణం చేసినట్లయితే ప్రజల ఇబ్బంది తొలిగిపోతదన్నారు. చందన్ చెరువు వెరిఫికేషన్ చేసినట్లయితే మురికినీటి కాలువ చెరుచుట్టు తీసి బయటకు వేస్తే చెరువులో వర్షం కుట్టిన నీళ్లు ఉన్నట్టయితే పూర్వంలో ఉన్న చెనంచెరువులాగా తీర్చిదిద్దాలన్నారు. అంబర్‌పేట్ చెరువు ఎలాగైతే చేశారు మల్లంపేట చెరువు అలాగే చేయాలని అధికారులని కోరారు.







# ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### వర్కర్ల సమస్యలను పరిష్కరించి యధావిధిగా విధులకు తీసుకోవాలని డిమాండ్.

### రెండు రోజులుగా విద్యార్థులకు భోజనం లేక ఇంటికి తిరుగు ప్రయాణం. ప్రభుత్వం అసమర్థత బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు దారముని గణేష్.

**కల్వకుర్తి అక్టోబర్ 15 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అర్ధాకలితో ఇంటి బాట పడుతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని



కల్వకుర్తి బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు దారముని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులు చేపట్టిన ధర్నా కు మద్దతు తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ గురుకుల పాఠశాలలో వంట వర్కర్లు గత కొన్ని నెలలుగా వారికి రావాల్సిన పెండింగ్ జీతాల కోసం వర్కర్ల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే వర్కర్లసమస్యను కనీసం తెలుసుకునే ప్రయత్నం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి విఫలమయ్యారని ఆరోపించారు. వర్కర్లకు సీనియార్టీ ప్రకారం పెంచి ఇవ్వాల్సిన జీతం కూడా తగ్గించి సగం సగం జీతాలు ఇవ్వడం ప్రభుత్వం దివాలా కోరుకు నిదర్శమని విమర్శించారు. సమ్మె బాట పట్టిన వర్కర్ల మద్దతుగా కల్వకుర్తి బిఆర్ఎస్‌వి మద్దతుని ఇస్తూ ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటూ వంట గదిలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యా యులతో కలిసి వంట చేసుకుంటూ చివరకు తరగతి గదులను శుభ్రం చేసుకునే దుస్థితి గురుకుల ఆశ్రమ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొనడం తీవ్రంగా బిఆర్ఎస్‌వి తరపున ఖండిస్తున్నాం అన్నారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి పార్టీ నాయకులు సుశీల ఈశ్వరయ్య, బిఆర్ఎస్‌వి నాయకులు శేఖర్ గౌడ్ రవి కేశవులు శ్రీరాములు శరత్ షఫీ తదితరులు పాల్గొన్నారు.








# ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరికి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు అందజేత

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శివరాత్రి యాదగిరికి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డును దక్కించుకున్నారు. భారత మాజీ రాష్ట్ర పతి ఎపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా లీడ్ ఇండియా 2025 ఉత్తమ అధ్యాపాక పురస్కారం ను ప్రధానోత్సవం బుధవారం రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జీష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా డా.శివరాత్రి యాదగిరి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమములో లీడ్ భారత నిర్వాహకులు సుదర్శన్ ఆచార్య, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, సంతోష్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# జమ్మిగడ్డ భూ కబ్జాదారుడు విజయ్‌పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**జవహర్ నగర్, అక్టోబర్ 15, (అక్షర గళం):** జమ్మిగడ్డ భూ కబ్జాదారుడు విజయ్‌పై జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. సాక్షాత్తు జమ్మిగడ్డలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన విషయాన్ని అధికారులు ధ్రువీకరించిన విషయం విధితమే. దీనికి తోడు సదరు స్థలంలో ఆరు ఇండ్లు కట్టడమే కాకుండా చేసిన పనిని కప్పిపుచ్చుకునేందుకు కోర్టును



ఆశ్రయించిన విషయం విధితమే.

ఈ ఆరు ఇండ్లకు జిహెచ్ఎంసి అధికారులు సైతం నోటీసులు జారీ చేశారు. కోర్టులో సానుకూల స్పందన రాకపోవటంతో.. దొంగే దొంగ దొంగ అన్నట్లు... చేస్తున్న భూ కబ్జాలను దృష్టి మళ్ళించే ప్రయత్నాలు చేస్తూ ఉండడం విచారకరం. ఇదిలా ఉండగా బుధవారం భూ కబ్జాదారుడు విజయపై కఠిన చర్యలు తీసుకోవాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య (సిసిఎస్) అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ లు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సైదయ్య తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డి టి ఓ ఫిరంగి

**కల్వకుర్తి అక్టోబర్ 15( అక్షర గళం):** కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం డిటిఓ ఫిరంగి పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో వంట వర్కర్స్ సమ్మె బాట పట్టడంతో పాఠశాలలో తలత్తిన సమస్యలపై రెండు రోజులుగా విద్యార్థినిలు నిరసన కొన సాగిస్తున్నారు.



ఈ సందర్భంగా డిటిఓ ఫిరంగి విద్యార్థినిలతో మాట్లాడుతూ ధర్నా కార్యక్ర మాన్ని విరమింప చేసుకోవా లని సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థినీలు క్లాస్ రూమ్ లోకి వెళ్లాలని సూచించడంతో విద్యార్థినీలు సమస్యను పరిష్కారం అయ్యేవరకు నిరసన కొనసాగిస్తామని విరమించేది లేదని భీష్మించి కూర్చొని డి టి ఓ కు చెప్పారు. సమస్యలు పరిష్కారం అయ్యేదాకా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ పురుషోత్తంకు ఘనంగా సన్మానం

**కల్వకుర్తి అక్టోబర్ 15( అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తమును బుధవారం కల్వకుర్తి వచ్చిన సందర్భంగా వై ఆర్ ఎం కళాశాల కరస్పాండెంట్ మ్యా కల రాజేందర్ కళాశాల ప్రిన్సిపల్ సదానంద గౌడ్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్



పురుషోత్తం మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో సమూలంగా మార్పు కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలకు పాటుపడుతుందని విద్యార్థుల్లో చదువు సామాజిక విలువలతో పాటుగ కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు.సినిమాలు, సీరియల్స్ మాదక ద్రవ్యాల ప్రభావంతో విద్యార్థులు ప్రవర్తనలో విపరీత ధోరణులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యులు, అధ్యాపకులు విద్యార్థులతో మంచి మార్పు కోసం సెమినార్స్ నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ఆజి పాషా, ఎకనామిక్స్ లెక్చరర్ రామకృష్ణ, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకనికి జైలు శిక్ష, జరిమాన

**కల్వకుర్తి అక్టోబర్ 15( అక్షర గళం):**

మద్యం సేవించి పట్టుబడిన కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన పరశు రాములును బుధవారం కోర్టులో హాజరుపరచగా జూనియర్ సివిల్ జడ్జి కావ్య జాడ ఒకరోజు జైలు శిక్షతోపాటు 600 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంపాదకీయం..

## అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం




కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్టయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

### మరణశిక్ష అమలులో పాతవిధానమే

### సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ

మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు.

అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# బెదిరింపుల ట్రంప్‌కు అ‘శాంతి’

అగ్రదేశ అధినేత డొనాల్డ్ ట్రంప్‌ను పరాభవభారం వేధించింది. గర్వభంగమైనది. శ్వేతసౌధం నివ్వెరబోయింది. నోబెల్ శాంతి బహుమతి అర్హత గల మహిళనే వరించింది. వెనిజులా ఉక్కు మహిళ మరియా కొరినా మచాడో నోబెల్ శాంతి బహుమతి విజేతగా నిలిచింది. అగ్రదేశాధిపతినన్న అహంకారంతోనో, ప్రపంచాధిపత్యం చాటుకోవాలన్న ఆరాటంతోనో, దుగ్ధతోనో అదిరించి, బెదిరించి, విర్రవీగిన ట్రంప్‌ను నార్వేజియన్ నోబెల్ శాంతి కమిటీ నిరాకరించింది. ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గకుండా సముచిత నిర్ణయం తీసుకుని నోబెల్ కమిటీ ప్రశంసార్హత సాధించింది. నోబెల్ శాంతి బహుమతులతో అమెరికా ఖ్యాతిని పెంచిన థియోడోర్ రూజ్‌వెల్ట్, వుడ్రో విల్సన్, జిమ్మీ కార్టర్, బరాక్ ఒబామాల సరసన నిలబడాలని ఉవ్విళ్ళూరిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశలపై నీళ్ళుచల్లి, వెనిజులా ప్రజాస్వామ్య హక్కులపై అలుపెరుగని పోరాటం సాగిస్తున్న ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు, పార్లమెంటు సభ్యురాలు, ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడం హర్షదాయకం.

వచ్చే డిసెంబర్ 10వ తేదీన నార్వే రాజధాని ఓస్లోలో మరియా కొరినాకు నోబెల్ శాంతి బహుమతి ప్రదానం చేయబోతున్నారు. 1.2 మిలియన్ డాలర్ల నోబెల్ శాంతి బహుమతి ప్రపంచంలో ఒక అరుదైన గౌరవం. ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంతో వైట్ హౌస్ నిరాశతో ఇదొక రాజకీయ ప్రేరిత చర్యగా, శాంతిపై రాజకీయాలు సాధించిన విజయంగా పేర్కొనడం విడ్డూరం. వెనిజులాలో ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం, స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం కోసం మరియా కొరినా మచాడో ప్రతిపక్షాలన్నింటినీ ఏకత్రాటి పైకి తెచ్చి ఉద్యమిస్తున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొన్నారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి వెనుకంజ వేయలేదు. న్యాయమైన హక్కుల కోసం, నియంతృత్వంపై ప్రజాస్వామ్యం విజయం సాధించాలనే ధ్యేయంతో ఉద్యమ నాయకురాలిగా, వెనిజులా సిఇ పార్లమెంటు సభ్యురాలిగా శాంతియుత పోరాటం చేస్తూ, మరియా కొరీనా ప్రజల ప్రశంసలందుకుంటూ, వెనిజులా చరిత్రను తిరగరాయడానికి తీవ్రమైన కృషి చేస్తున్నారు.

వెనిజులా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోయాయి. కేవలం కొద్దిమంది చేతుల్లోనే సంపదంతా కేంద్రీకృతమైపోయింది. భారీ సంఖ్యలో ప్రజలు పేదరికం తట్టుకోలేక ఇతర దేశాలకు వలసపోతున్నారు. వెనిజులాలో ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని, పారదర్శకమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని మరియా కొరినా అసమాన ధైర్యసాహసాలతో పోరాడుతున్నారు. ఇన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నార్వేజియన్ నోబెల్ కమిటీ మరియా కొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో ఏడు యుద్ధాలను ఆపగలిగానని, ఇది తనకే సాధ్యమైనదని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు.

ఈజిప్టు-ఇథియోపియా, థాయ్‌లాండ్- కంబోడియా, భారత్- పాక్, ఇజ్రాయెల్ ఇరాన్, ఇజ్రాయిల్- పాలస్తీనా, రువాండా- కాంగో, అజర్ బైజాన్- ఆర్మీనియా తదితర యుద్ధాలను తానే ఆపానంటూ, త్వరలో రష్యా- ఉక్రెయిన్ మధ్య



కూడా యుద్ధం ఆగుతుందని ప్రకటిస్తూ, నోబెల్ శాంతి బహుమతి ప్రకటించడానికి ముందు ఇజ్రాయెల్, హమాస్‌ల శాంతి ఒప్పందం కుదిర్చి నోబెల్ కమిటీ దృష్టిలో పడడానికి ట్రంప్ విశ్వప్రయత్నం చేసారు. తుదకు ట్రంప్ ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. నోబెల్ శాంతి బహుమతి చేజారిపోయింది. భారత్ వంటి దేశాలను టారిఫ్‌ల మోతతో, వీసాల భారంతో పీల్చిపిప్పి చేస్తూ తాను ఏడు యుద్ధాలను ఆపానని విర్రవీగుతూ, అహంతో రెచ్చిపోతూ, తనకే నోబెల్ శాంతి బహుమతి రావాలని వాంఛించిన ట్రంప్ చివరకు నోబెల్ శాంతి బహుమతి సాధనలో విఫలం కావడం ఒక గుణపాఠం. బెదిరించి నోబెల్ శాంతి బహుమతి సంపాదించాలనుకోవడం మూర?త్వం.

ట్రంప్‌లో శాంతి కాముకత్వం ఏకోశాన కనబడదు. రాజనీతిజ్ఞత మచ్చుకైనా కానరాదు. గాజాను విహార కేంద్రం గా మార్చాలని ప్రయత్నించడం, ఉక్రెయిన్‌లో రేర్‌ఎర్త్ మినరల్స్ కాజేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడం, అమాయకుల రుధిరంతో మారణహోమం చేస్తున్న పాక్‌తో అంటకాగడం శాంతికి సంకేతమా? రష్యా నుండి చమురు కొనుగోలు చేయ వద్దని భారత్‌ను బెదిరించడం, ప్రతీకార సుంకాలు విధించడం రాజనీతిజ్ఞుడి లక్షణమా? గ్రీన్‌లాండ్‌ను వశపరచుకోవడానికి యత్నించడం, పనామా కాలువ తనదేనంటూ హుంకరించడం, కెనడాను అమెరికాలో విలీనం చేయాలని కోరడం ప్రపంచ శాంతికి సూచనా? విఘాతమా? ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్‌ను సమర్థించడం విడ్డూరం. నోబెల్ శాంతి బహుమతి తతంగం ముగిసింది. కాబట్టి ఇప్పుడు ట్రంప్ ధోరణి ఎలా ఉంటుందో వేచిచూడాలి. అఫ్ఘనిస్తాన్- పాక్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది. అఫ్ఘనిస్తాన్ జోలికొస్తే పాక్‌తో పాటు అమెరికాకు కూడా బుద్ధి చెపుతామంటూ అఫ్ఘన్ హెచ్చరిక జారీ చేసింది. బెలూచిస్తాన్, సింధ్, అజాద్ కశ్మీర్ లు పాక్ నుండి విడిపోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వైఖరి పాక్‌కు అనుకూలంగా ఉంటుందా? లేదా భారత్‌పై కోపంతో పాక్ పక్షాన నిలబడి యుద్ధాగ్నికి ఆజ్యం పోస్తుందా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం దొరుకుతుంది. ఇకనైనా ట్రంప్ తన ధోరణి మార్చుకోవాలి. ప్రపంచ శాంతికి చిత్తశుద్ధితో పని చేసి వచ్చే ఏడాది నోబెబ్ శాంతి బహుమతి కోసం ప్రయత్నించడం సర్వోత్తమం.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు

ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు



పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్టాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

# అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి అస్తమయం

### అనేక చిత్రాల్లో పాటలు పాడిన ఘనత ఆమెది

అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగు వారికి సుపరిచితం. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది.

'సతీఅనసూయ ధ్రువ విజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి, కావేటి పార్థసారథి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు. సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన 'సతీ అనసూయ'లో రావు బాలసరస్వతి గంగ వేషం వేశారు. ఆ యూనిట్ లో ఆమె



చిన్నపిల్ల. దానికి ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. చిన్నప్పుడు పాటలు పాడటానికి వెళ్ళినప్పుడు ఆమెను బేబీ సరస్వతి అని పిలిచేవారు. ఆ తర్వాత బాల సరస్వతి అనడం మొదలు పెట్టారు. అదే చివరకు ఆమె పేరు అయిపోయింది. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాల నటిగా కనిపించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునే వారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి. పెద్దాయక ఆమె తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషా చిత్రాలలో పాటలు పాడారు. ముఖ్యంగా శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, కృష్ణశాస్త్రి రాసిన పాటలను ఆమె ఎక్కువగా పాడారు. కోలంక జమిందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమిందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్య గాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది.


అయితే ఆమె ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రంలో ఆమె పాట పాడారు. అదే సమయంలో సి. నారాయణ రెడ్డి రాసిన మీరా భజన్స్ నూ గానం చేశారు. అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలిత గీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వర రావు, రమేష్ నాయుడు, బాలాంత్రపు రజనీకాంత రావు, పెండ్యాల నాగేశ్వర రావు మొదలైన ప్రముఖ సంగీత కర్తల నిర్దేశకత్వరలో ఆమె పాడగా, ఆకాశవాణిలో అవి ప్రసారమయ్యాయి. సాలూరి రాజేశ్వరరావుతో పాడిన ప్రైవేటు గీతాల ఆల్బమ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. రావు బాలసరస్వతికి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. రామినేని ఫౌండేషన్, అజో విభో కందాళం ఫౌండేషన్, పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కారం ఇలా అనేక అవార్డులు లభించాయి.

## పాతబస్తీ ప్రత్యేకం!

# నలుపలకల రొట్టెలు..

స్క్వేర్ బ్రెడ్, చార్‌కోణీ నాన్, నాన్‌రోటీ గురించి ప్రపంచంలో ఎక్కడ మాట్లాడినా గుర్తొచ్చే ప్రాంతం హైదరాబాద్ పాతబస్తీ. అందులోనూ పురానీహవేలీ దగ్గర చేసే అబ్బాసీ నాన్ అంటే ఆహారప్రియులు మనసు పారేసుకుంటారు. ఈ రొట్టె రుచికి బట్టీల్లో ఒత్తి, పొడవాటి ఊసలతో బయటకు తీయడం చూసితీరాల్సిన దృశ్యం. చార్మినార్‌ని చూడ్డానికి వచ్చే ఫుడ్ వాకర్స్ తోపాటూ ఐటీ కంపెనీ)లు తమ అతిథులకు వడ్డించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నాయని తయారీదారులు అంటున్నారు.






150 సంవత్సరాలకు పైబడిన చరిత్ర ఉంది. 1853లో ఈ నాన్‌ని ఉస్మానియా ఆస్పత్రిలో రోగుల కోసం ప్రత్యేకంగా తయారుచేసేవారట. తర్వాతర్వాత ఈ రుచి అందరికీ నచ్చడంతో వివిధ రకాల కాంబినేషన్లతో ఈ నాన్‌రోటీని తినేందుకు అందరూ ఆసక్తి చూపించడం మొదలుపెట్టారు. అలా ఈ నాన్ అంతర్జాతీయంగా పేరు సంపాదించుకుంది. మైదా, ఉప్పు కలిపి పులియబెట్టిన పిండితో రొట్టెలు చేసి నిప్పుల సెగపై బట్టీల్లో ఉంచి కాల్చి తయారుచేస్తారు. ఇందుకోసం గాబు లేదా గంగాళానికి చుట్టూ మట్టీబట్టీలు కట్టి అందులో ఈ నాన్‌లని ఉంచి కాల్చుతారు. వీటిని కాల్చేతీరు కూడా చూడముచ్చటగా ఉంటుంది. మైదాతో చేసిన రొట్టెలని ఒక చిన్న మెత్త పై ఉం చి మన అందరికీ తెలిసిన చార్‌కోణీనాన్‌తో పాటు మొదట్లో ఇక్కడ తయారుచేసిన ఓవెల్, హార్ట్ ఆకృతి నాన్‌లు కూడా ఇక్కడ దొరకడం విశేషం. రుచిలో మామూలు బ్రెడ్ కంటే బాగుండటం, ఆరోగ్యదాయకంగా ఉండటంతో ఎక్కువ మంది వీటిని తినడానికి ఆసక్తిచూపిస్తారు. నాలుగు రకాల నాన్‌లు ఇక్కడ లభ్యమవుతుంటాయి.

విస్తట్లో ఎన్ని కూరలు వడ్డించినా, పనస కూర పడనిదే పొట్ట నిండినట్టు అనిపించదు కొందరికి. రుచులందు పనస రుచి వేరయా అన్నాట్ట వెనకటికి ఓ పనస ప్రియుడు. ఇంకేం మరి.. ఈ శుభకార్యాల సీజన్‌లో మీ విస్తరిలో పనస రుచిని కూడా పడనివ్వండి. పనసారా తినండి... మనసారా ఆస్వాదించండి.








## పనస బిర్యానీ



**కావలసినవి:** పనస ముక్కలు – అర కేజీ; నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు; బిర్యానీ ఆకు – 2; లవంగాలు – 2; ఏలకులు – 1; మరాఠీ మొగ్గ – చిన్నది; జాజి పువ్వు – తగినంత; ఉల్లి తరుగు – అర కప్పు; టొమాటో తరుగు – అర కప్పు; అల్లం వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత; చిక్కటి కొబ్బరి పాలు – 2 కప్పులు; ఎండు కొబ్బరి తురుము – అర కప్పు; పుదీనా తరుగు – అర కప్పు

**తయారీ:**

- స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగాక మసాలా దినుసులు వేసి వేయించాలి
- ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి
- టొమాటో తరుగు జత చేసి పచ్చి వాసన పోయేవరకు వేయించాలి
- పనస ముక్కలు వేసి బాగా వేయించాలి
- అల్లం వెల్లుల్లి ముద్ద వేసి మరోమారు వేయించాలి
- తగినంత ఉప్పు జత చేసి మరోమారు కలియబెట్టాలి
- చిక్కటి కొబ్బరి పాలు జత చేయాలి
- పచ్చి కొబ్బరి తురుము వేయాలి

తగినన్ని నీళ్లు పోయాలి పుదీనా తరుగు వేయాలి

బాగా కడిగిన బియ్యం జత చేసి బాగా కలియబెట్టి, మూత ఉంచాలి

బాగా ఉడికిన తరవాత దింపేయాలి.

## పనస కోఫ్తా కర్రీ

**కావలసినవి:** పనస కాయ ముక్కలు – ఒక కప్పు; బంగాళ దుంప తరుగు – ఒక కప్పు; ఉల్లి తరుగు – అర కప్పు; అల్లం ముద్ద – ఒక టీ స్పూను; ఎండు మిర్చి – 3 (మెత్తగా ముద్ద చేయాలి); జీలకర్ర – ఒక టీ స్పూను; కిస్‌మిస్ – ఒక టేబుల్ స్పూను; తరిగిన పచ్చి మిర్చి – 4; ఉప్పు – తగినంత; సెనగ పిండి – 2 టేబుల్ స్పూన్లు; మిరప కారం – ఒక టీ స్పూను; నూనె – 2 టేబుల్ స్పూన్లు; బిర్యానీ ఆకు – 2; ఎండు మిర్చి – 2; పసుపు – పావు టీ స్పూను

**తయారీ:**

- స్టౌ మీద బాణలిలో తగినన్ని నీళ్లు పోసి మరిగించాలి
- పనస ముక్కలను శుభ్రంగా కడిగి, ఆ నీళ్లలో వేసి బాగా ఉడికించాలి
- బాగా చల్లారాక మిక్సీలో వేసి (తడి ఉండకూడదు) ఉప్పు జత చేసి మెత్తగా చేయాలి
- సగం ఉల్లి తరుగును మిక్సీలో వేసి మెత్తగా చేయాలి
- మిక్సీలో ఎండు మిర్చి, జీలకర్ర వేసి మెత్తగా చేయాలి
- ఉడికిన పనస ముక్కలను ఒక పాత్రలోకి తీసుకోవాలి
- సగం కిస్‌మిస్‌లను సన్నగా తరగాలి
- ఒక పాత్రలో మెత్తగా చేసిన పనస ముక్కలు, అల్లం పేస్ట్, ఉల్లి పేస్ట్, పచ్చి మిర్చి తరుగు, సెనగ పిండి, ఉప్పు, పసుపు, మిరప కారం వేసి పునుగుల పిండిలా కొద్దిగా గట్టిగా కలపాలి
- స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, కలిపి ఉంచుకన్న పిండిని చిన్న చిన్న కోఫ్తాలుగా చేసి వేయించి ఒక పాత్రలోకి తీసుకోవాలి
- స్టౌ మీద బాణలిలోనూనె వేసి కాగాక బిర్యానీ ఆకు, ఎండుమిర్చి వేసి వేయించాలి
- ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి
- బంగాళదుంప ముక్కలు జత చేసి మరో మారు బాగా కలిపి, ఉప్పు, పసుపు జత చేయాలి



- ముందుగా తయారుచేసి ఉంచుకున్న ఉల్లి పేస్ట్, అల్లం పేస్ట్‌లను ఒకదాని తరవాత ఒకటి వేసి కలియబెట్టాలి
- తగినన్ని నీళ్లు పోసి బాగా కలిపి మూత ఉంచి ఉడికించి, చల్లారాక మూత తీయాలి
- తయారుచేసి ఉంచుకున్న కోఫ్తాలను జత చేయాలి
- బాగా ఉడికించి ఒక పాత్రలోకి తీసుకోవాలి
- వేడి వేడి అన్నంలోకి బంగాళదుంప, కోఫ్తాలను కలిపి తింటే రుచిగా ఉంటుంది.

## పనస తొనల హల్వా

**కావలసినవి:** పనస తొనలు – 6; పనస గింజలు – 6; జీడి పప్పులు – ఒక టేబుల్ స్పూను; కిస్ మిస్ – ఒక టేబుల్ స్పూను; పంచదార – ఒక కప్పు; నెయ్యి – ఒక కప్పు

**తయారీ:**

- పనస గింజలను ఉడికించి, తొక్కలు తీసి ముక్కలు చేసి, మిక్సీలో వేసి మెత్తగా పేస్ట్ చేసి పక్కన ఉంచాలి
- పనస తొనలను సన్నగా చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి
- స్టౌ మీద బాణలి పెట్టి నెయ్యి వేసి కరిగించాలి
- జీడి పప్పులు, కిస్ మిస్ వేసి దోరగా వేయించి ఒక



పాత్రలోకి తీసుకోవాలి

- అదే బాణలిలో పనస ముక్కలు వేసి వేయించి, కొద్దిసేపు మూత ఉంచాలి (మంట బాగా తగ్గించాలి)
- మూత తీసి మరోమారు బాగా కలియబెట్టి దింపేయాలి
- స్టౌ మీద బాణలిలో నీళ్లు పోసి మరిగించాలి
- పంచదార జత చేసి కరిగే వరకు కలుపుతుండాలి
- పనస గింజల ముద్ద వేసి కలియబెట్టి, బాగా ఉడికించాలి
- పనస ముక్కలు జత చేసి కలియబెట్టి మరో ఐదు నిమిషాలు ఉడికించి, దింపేయాలి
- జీడిపప్పు, కిస్‌మిస్‌లతో అలంకరించి అందించాలి.

## పనస పొట్టు ఆవపెట్టిన కూర

కావలసినవి: పనస పొట్టు – పావు కేజీ; తరిగిన పచ్చి మిర్చి – 6; అల్లం తురుము – ఒక టీ స్పూను; పచ్చి సెనగ పప్పు – 2 టీ స్పూన్లు; మినప్పప్పు – 2 టీ స్పూన్లు; ఆవాలు – ఒక టీ స్పూను + ఒక టీ స్పూను; జీలకర్ర – ఒక టీ స్పూను; ఎండు మిర్చి – 5; కరివేపాకు – 3 రెమ్మలు; కొత్తిమీర – 2 టీ స్పూన్లు; చింతపండు రసం – అర టేబుల్ స్పూను (చిక్కగా ఉండాలి); ఉప్పు – తగినంత; నూనె – ఒక టేబుల్ స్పూను; పసుపు – పావు టీ స్పూను; ఇంగువ – పావు టీ స్పూను.

**తయారీ:**

పనసపొట్టును శుభ్రంగా కడగాలి

స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక ఇంగువ, పచ్చిసెనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి వరసగా ఒకదాని తరవాత ఒకటి వేసి వేయించాలి

కరివేపాకు, పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి మరోమారు వేయించాలి

పనస పొట్టు వేసి బాగా కలిపి, కొద్దిగా నీళ్లు పోసి, మూత పెట్టి ఉడికించాలి

ఉప్పు, పసుపు, చింతపండు రసం వేసి కలియబెట్టాలి

ఆవాలకు కొద్దిగా నీళ్లు జతచేసి మెత్తగా చేసి, కూరలో వేసి మరోమారు కలపాలి

బాగా ఉడికిన తరవాత కొత్తిమీర వేసి కలిపి దింపేయాలి.



## పనస ముక్కల కేరళ కర్రీ

**కావలసినవి:** పనస ముక్కలు – అర కేజీ; ఉప్పు – తగినంత; ధనియాలు – ఒక టీ స్పూను; జీలకర్ర – ఒక టీ స్పూను; లవంగాలు – 3; ఎండు మిర్చి – 3; అల్లం వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను; ఎండు కొబ్బరి తురుము – అర కప్పు; చింతపండు గుజ్జు – ఒక టీ స్పూను; కొబ్బరి నూనె – 4 టేబుల్ స్పూన్లు; ఆవాలు – ఒక టీ స్పూను; కరివేపాకు – 3 రెమ్మలు; ఉల్లి తరుగు – అర కప్పు; తరిగిన పచ్చి మిర్చి – 4 ; టొమాటో ప్యూరీ – ఒక కప్పు; ఉప్పు – తగినంత



**తయారీ:**

- ఒక పాత్రలో పనస ముక్కలు, ఉప్పు, తగినన్ని నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి ఉడికించాలి
- మరో స్టౌ మీద బాణలి వేడయ్యాక ధనియాలు వేసి వేయించాలి
- జీలకర్ర, లవంగాలు జత చేసి మరోమారు వేయించి దింపేయాలి
- మిక్సీలో ఎండు మిర్చి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు, వేయించిన ధనియాల మిశ్రమం, కొబ్బరి తురుము, చింత పండు గుజ్జు వేసి, తగినన్ని నీళ్ల జత చేసి మెత్తగా చేయాలి
- స్టౌ మీద బాణలిలో నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి కాగాక ఆవాలు వేసి చిటపటలాడించాలి
- కరివేపాకు జత చేసి మరోమారు వేయించాలి
- ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి
- పచ్చి మిర్చి తరుగు జత చేసి మరోమారు వేయించాలి
- టొమాటో ప్యూరీ జత చేసి ఉడికించాలి
- ఉడికించిన పనస ముక్కలను ఇందులో వేసి కలియబెట్టాలి
- మిక్సీ పట్టిన పదార్థాల మిశ్రమం జత చేసి, బాగా కలియబెట్టాలి
- తగినంత ఉప్పు జత చేసి కలియబెట్టి, మూత ఉంచాలి
- బాగా ఉడికిన తరవాత దింపేయాలి.



## పనస కాయ గుజ్జు కూర

**కావలసినవి:**

పనస కాయ ముక్కలు – అర కేజీ; ఉల్లి తరుగు – అర కప్పు; తరిగిన పచ్చి మిర్చి – 10; పసుపు – అర టీ స్పూను; గరం మసాలా – ఒక టీ స్పూను; కొత్తిమీర – తగినంత; ఉప్పు – తగినంత; నూనె – 2 టేబుల్ స్పూన్లు; జీడి పప్పు + గరం మసాలా పేస్ట్ – 3 టేబుల్ స్పూన్లు; కారం – తగినంత; టొమాటో ముక్కలు – ఒక కప్పు (మిక్సీలో వేసి మెత్తగా గుజ్జు చేయాలి); అల్లం వెల్లుల్లి ముద్ద – ఒక టేబుల్ స్పూను; జీడి పప్పు పలుకులు – తగినన్ని



**తయారీ:**

- ఒక పాత్రలో పనస ముక్కలు, పసుపు, ఉప్పు, కారం, మసాలా పేస్ట్ వేయాలి
- తగినన్ని నీళ్లు జత చేసి బాగా కలిపి కుకర్‌లో ఉంచి స్టౌ మీద ఉంచాలి
- మూడు విజిల్స్ వచ్చాక దింపేయాలి
- స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక ఉల్లి తరుగు వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి
- పసుపు, మిరప కారం, కొద్దిగా అల్లం వెల్లుల్లి ముద్ద జత చేసి మరోమారు కలపాలి
- టొమాటో గుజ్జు వేసి బాగా కలియబెట్టి, ఐదునిమిషాల పాటు ఉడికించాలి
- కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి ఉడికించుకున్న పనస ముక్కల మిశ్రమం జత చేసి కలియబెట్టాలి
- తరిగిన పచ్చి మిర్చి జత చేయాలి
- కొత్తిమీర తరుగు, గరం మసాలా, జత చేసి కలిపి రెండు నిమిషాలు ఉడికించాలి
- కొద్దిగా కొత్తిమీర, జీడిపప్పులతో అలంకరించాలి
- వేడి వేడి అన్నంలోకి రుచిగా ఉంటుంది.

## పనస ముక్కల కూర

**కావలసినవి:** పనస ముక్కలు – అర కిలో; ఉల్లి తరుగు – ఒక కప్పు; టొమాటో తరుగు – అర కప్పు; బిర్యానీ ఆకులు – 2; పసుపు – పావు టీ స్పూను; మిరప కారం – 2 టీ స్పూన్లు; ధనియాల పొడి + జీలకర్ర పొడి – 2 టీ స్పూన్లు; జీలకర్ర – ఒక టీ స్పూను; గరం మసాలా – ఒక టీ స్పూను; నూనె – 3 టేబుల్ స్పూన్లు; మిరియాల పొడి – పావు టీ స్పూను; అల్లం వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత; కొత్తిమీర – తగినంత.



**తయారీ:**

- మిక్సీలో టొమాటో ముక్కలు, ఉల్లి తరుగు వేసి మెత్తగా చేయాలి
- స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక పనస ముక్కలు వేసి బాగా కలిపి, పచ్చి వాసన పోయేవరకు వేయించాలి
- స్టౌ మీ కుకర్‌లో కొద్దిగా నూనె వేసి కాగాక బిర్యానీ ఆకులు, జీలకర్ర వేసి వేయించాలి
- ఉల్లి తరుగు జతచేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి
- అల్లం వెల్లుల్లి ముద్ద జతచేసి కలపాలి
- టొమాటో, ఉల్లి ముద్ద వేసి బాగా కలిపి, మంట బాగా తగ్గించాలి
- పసుపు, ఉప్పు, మిరప కారం, ధనియాలు, జీలకర్ర పొడి, మిరియాల పొడి వేసి బాగా కలియబెట్టాలి
- వేయించిన పనస ముక్కలు జత చేసి కలియబెట్టాలి
- గ్లాసుడు నీళ్లు పోసి కుకర్ మూత ఉంచి, మూడు విజిల్స్ వచ్చాక దింపేయాలి
- చల్లారాక విజిల్ తీయాలి, గరం మసాలా జత చేసి కలియబెట్టి, రెండు నిమిషాలు ఉడికించాలి
- కొత్తిమీర వేసి బాగా కలియ బెట్టి రెండు నిమిషాల తరవాత దింపేయాలి .



# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు.

శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా - శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.



# సాయిదుర్గాతేజ్.. సంబరాల ఏటిగట్టు

## బర్త్‌డే విషెస్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా,



యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా'లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.

# చిరంజీవి సినిమాలో కేరళ బ్యూటీ



'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి.

పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది.

ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలు పెడుతుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

# టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు

## ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు.








# శివలో చైనులాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154